క్లుప్తంగా

వైఎస్సార్ కంటి వెలుగు పేదలకు వరం


కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

కనగానపల్లి: వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం పేదలకు వరం లాంటిదని కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఉరుకుందప్ప తెలిపారు. మంగళవారం మామిళ్లపల్లి గ్రామంలో వైఎస్సార్ కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 66 మందికి వైద్యులు కంటి పరీక్షలు చేశారు. కొందరిని కంటి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. మిగిలిన వారికి కళ్లద్దాలు ఇవ్వనున్నట్లు సూపర్‌వైజర్ శ్రీనివాసులు తెలిపారు. సర్పంచ్ ఓబిరెడ్డి, సీహెచ్ఓ రాజు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయినులకు సన్మానం


సన్మాన గ్రహీతలతో ఎంఈఓ వేమనారాయణ

నల్లమాడ: సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయినిలుగా ఎంపికైన మండలంలోని 22 మందిని మంగళవారం ఎమ్మార్సీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఎంఈఓ వేమనారాయణ పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయినుల సేవలను కొనియాడారు.

రేపు తాడిమర్రిలో రాతిదూలం పోటీలు

తాడిమర్రి: శ్రీలక్ష్మీ తారమ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో గురువారం రాతి దూలం లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.35 వేలు, రూ.30 వేలు, రూ.25 వేలు అందజేస్తామన్నారు. నాల్గో, ఐదో, ఆరో, ఏడో బహుమతిగా రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు, రూ. 5 వేలు నగదు అందించనున్నట్లు తెలిపారు. 6301280849 నంబర్‌కు ఫోన్‌చేసి పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

8న రాతిదూలం లాగుడు పోటీలు

చెన్నేకొత్తపల్లి: మండల కేంద్రంలోని ఏటిగడ్డ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సహకారంతో ఈ నెల 8న రాతి దూలం లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మొదటి బహుమతి రూ.30 వేలు, రెండో బహుమతి కింద రూ.20 వేలు, మూడో బహుమతి రూ.15 వేలు, 4వ బహుమతి రూ.10 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు సెల్: 79951 36069, 99894 34955లో సంప్రదించాలన్నారు.

నేడు వైఎస్సార్ ఆసరా సంబరాలు

కదిరి అర్బన్: మున్సిపల్ పరిధిలోని మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో బుధవారం కదిరి మండలానికి సంబంధించి వైఎస్సార్ ఆసరా మూడో విడత సంబరాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుధామణి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు.

ఆర్థిక సాయం అందజేత


ఆర్థికసాయం అందిస్తున్న పెనుజూరు నాగరాజు

ధర్మవరం: పట్టణంలోని బోయవీధిలో మంగళవారం బసవరాజ్ అనే వ్యక్తి మృతి చెందడంతో వైఎస్సార్ భీమా పథకం కింద ఆ కుటుంబానికి తక్షణ సాయ కింద రూ.10వేలను వైస్ చైర్మన్ నాగరాజు అందించారు. వార్డు వెల్ఫేర్ కార్యదర్శి వెల్లపు ఆంజనేయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ ఇంత అధ్వానమా?

- కార్యకర్తపై మండిపడ్డ ఎంపీడీఓ


రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ

ఎన్పీకుంట: అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ సక్రమంగా లేకుంటే చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ ఆదినారాయణ అంగన్‌వాడీ కార్యకర్తలను హెచ్చరించారు. మండల కేంద్రంలోని రెండవ అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. రిజిస్టర్‌లో ఎక్కువ మంది పేర్లు నమోదు చేసినా విద్యార్థులు, గర్భిణులు, బాలింతలు లేకపోవడంతో కార్యకర్తపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టేక్ హోం రేషన్ నెపంతో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేసే పోషకాహార పదార్థాలు పక్కదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. లబ్ధిదారులు కేంద్రానికి వచ్చి సంతకం చేసిన తరువాతే వారికి పంపిణీ చేయాలన్నారు. ఈఓఆర్డీ మనోహర్, మహిళా పోలీస్ లలితకళ పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే జగనన్న లక్ష్యం

- ఎమ్మెల్యే డా.పి.వి సిద్దారెడ్డి


వైఎస్సార్ ఆసరా మెగా చెక్కు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే డా.పి.వి సిద్దారెడ్డి

తలుపుల: మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ ఆధ్వర్యంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే డా.పి.వి సిద్దారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఏఓ కార్యాలయ ఆవరణలో మంగళవారం నిర్వహించిన వైఎస్సార్ ఆసరా సంబరాల్లో ఆయన పాల్గొని ఆసరా కింద డ్వాక్రా మహిళలకు మూడోవిడతగా రూ.5,78,64,000 మెగా చెక్కు అందజేశారు. ఎంపీపీ రఫినాయక్, సర్పంచ్ శ్రీలత, ఏపీఎం బాబ్జి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని రాష్ట్రాలూ ఏపీ వైపు చూసేలా సీఎం వైఎస్ జగన్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. టీడీపీ హయాంలో చంద్రబాబు నాయుడు పాలన మోసాలకు కేరాఫ్‌గా ఉండేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా సీఎం వైఎస్ జగన్ విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు నిర్మించారని, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి అన్నదాతలకు వెన్నుదన్నుగా నిలిచారన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన హంద్రీనీవా టన్నెల్, కాలువ పనులు పూర్తి చేశామన్నారు.

'జగనన్నే మా భవిష్యత్'పై దిశా నిర్దేశం

జగనన్నే మా నమ్మకం కార్యక్రమం అమలుపై ఎంపీపీ ఛాంబర్‌లో ఎమ్మెల్యే డాపి.వి సిద్దారెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్ల సమన్వయంతో ఇంటింటికీ వెళ్లి చేపట్టాల్సిన కార్యక్రమాలపై వివరించారు. సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జి క్రిష్టారెడ్డి(డికే బాబు), మాజీ సర్పంచ్‌లు పురుషోత్తంరెడ్డి, ఫయాజ్ అహమ్మద్, నరసింహారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బోపీరమణ, సర్పంచ్‌లు కుర్లి శివారెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, సుగుణమ్మ, షేక్షావలి, సుదర్శన్‌రెడ్డి, మల్లికార్జున, పెద్దినాయుడు, దివాన్‌వలి, అగ్రి బోర్డు చైర్మన్ చెన్నకృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ పీర్, రాజగోపాల్‌రెడ్డి, సుధారెడ్డి, ఎరమరెడ్డి, ప్రభు, నజీర్, మౌలా పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండ


స్వర్ణలతకు రూ. 5 లక్షల చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి
- 11 మందికి రూ.20.50 లక్షల చెక్కులు అందజేత

పుట్టపర్తి: కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న పేదలకు సీఎం వైఎస్ జగన్ సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సాయం అందించి వారికి కొండంత అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం పుట్టపర్తిలో తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం వ్యాప్తంగా లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. నాగమునెప్పకు రూ.65 వేలు, తౌసిఫ్‌కు రూ. 80 వేలు, లక్ష్మీదేవమ్మకు రూ. 3 లక్షలు, వాణీకి రూ.60 వేలు, వెంకటశివకు రూ. 80 వేలు, శ్రీనివాసరావుకు రూ.50 వేలు, స్వర్ణలతకు రూ. 5 లక్షలు, పావనికి రూ. 55 వేలు, వెంకటరమణమ్మకు రూ.10 వేలు, నీలకంఠారెడ్డికి రూ. 3 లక్షలు, రోషన్‌కు రూ.5.5లక్షలు కలిపి మొత్తం 11 మందికి రూ.20.50 లక్షలను చెక్కు రూపంలో అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ వ్యవస్థను పటిష్టంగా అమలు చేస్తున్నారన్నారు. పెద్ద రోగాలకు సైతం ఆరోగ్యశ్రీ కింద చికిత్సలు అందించేలా చర్యలు తీసుకున్నారన్నారు. డబ్బు కంటే పేదల ప్రాణం విలువ గొప్పదని సీఎం భావించి ఈ విధమైన గొప్ప కార్యక్రమం తలపెట్టారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో కొత్తచెరువు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, పుట్టపర్తి కౌన్సిలర్ చెరువు భాస్కర్‌రెడ్డి, గూనిపల్లికి చెందిన కేపీ నాగిరెడ్డి, నారేపల్లి సర్పంచ్ ప్రకాష్, మామిళ్ల కుంట్లపల్లి సర్పంచు తొట్లి రంగారెడ్డి, డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎద్దుల వెంకటరంగారెడ్డి, నాయకులు మల్లూరి బయపరెడ్డి,మల్లూరి కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యంగా పథకాలు

ప్రశాంతి నిలయం: మహిళా సాధికారతే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని సచివాలయాల మున్సిపల్ కన్వీనర్ సూర్యాగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం 9వ వార్డు పరిధిలోని కర్నాటక నాగేపల్లిలో కౌన్సిలర్ అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఆసరా ఉత్సవాల్లో ఆయన పాల్గొని సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అబద్ధపు హామీలతో మహిళలను వంచించారన్నారు. అయితే సీఎం జగనన్న మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. వైఎస్సార్ ఆసరా కింద ఆర్థిక చేయూత అందిస్తున్నారన్నారు. అక్కచెల్లెమ్మలు జగనన్నకు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో మెప్మా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల, సీఎంఎం రమాదేవి, సీఓ ఆదినారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు రఘునాథ రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.


పుట్టపర్తిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం

బత్తలపల్లి: ఎన్నికల నాటికి పొదుపు మహిళలు తీసుకున్న రుణాలను చెల్లిస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చడంలో భాగంగా మూడో విడత వైఎస్సార్ ఆసరా కింద సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిధులు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇచ్చిన హామీని నెరవేర్చిన సీఎంకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మండలంలోని అప్పరాచెరువు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలు మంగళవారం సీఎం జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి, సర్పంచు మొర్రెడ్డిగారి శారదమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు బగ్గిరి త్రివేణి, ఏరియా కోఆర్డినేటర్ రామేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఏపీఎం సుదర్శన్‌రాజు, సచివాలయాల కన్వీనర్ జయరామిరెడ్డి, వెంకటరంగారెడ్డి, సీసీ వెంకట సత్యం పాల్గొన్నారు.

ధర్మవరం అర్బన్: పట్టణంలోని 9వవార్డులో మంగళవారం కౌన్సిలర్ మాసపల్లి సాయికుమార్ ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కౌన్సిలర్ మాసపల్లి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల అభ్యున్నతికి సీఎం పెద్దపీట

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి టౌన్: ప్రతి పేద విద్యార్థీ ఉన్నత చదువులు అభ్యసించాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి పట్టణంలో చిన్నపల్లి వద్ద ఉన్న జానకీరామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కౌన్సిలర్ చెరువు భాస్కర్‌రెడ్డి మంగళవారం రూ. 20 వేల విలువైన ప్రింటర్ వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రింటర్‌ను పాఠశాల హెచ్ఎంకు అందజేశారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు, నాడు-నేడు పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు నేడు పనుల ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయన్నారు. పేద విద్యార్థుల అభ్యున్నతికి జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన, గోరుముద్ద, రాగిజావ లాంటి పథకాలను సీఎం జగన్ అమలు చేశారన్నారు. సత్యసాయి బాబా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సమాజ సేవకు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో నెడ్‌క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, వైస్ చైర్మన్ తిప్పన్న, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, కౌన్సిలర్లు చెరువు భాస్కర్‌రెడ్డి, సాయిగీత, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి, నాయకులు కడపరాజు, ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరమ్మ పాల్గొన్నారు.


ప్రింటర్ అందజేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, కౌన్సిలర్ చెరువు భాస్కర్‌రెడ్డి

ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకోండి

ప్రశాంతి నిలయం: పుట్టపర్తి నగరపంచాయతీలో 4,5,7 సచివాలయాల వలంటీర్లు, గృహసారథులు, ముఖ్య నాయకులతో సచివాలయాల మున్సిపాలిటీ కన్వీనర్ సూర్యాగౌడ్ మంగళవారం సమావేశం నిర్వహించారు. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం అమలులో భాగంగా నాయకులు, వలంటీర్లు, గృహసారథులు ఈ నెల 7 నుంచి ప్రతి గడపగడపకూ వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని సంక్షేమ పథకాలు వివరించాలన్నారు. గృహ సారథులకు మెటీరియల్‌తో కూడిన కిట్లను అందజేశారు. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, వైస్ చైర్మన్ తిప్పన్న, కౌన్సిలర్‌లు సాయిగీత,అనిత, నాయకులు నారాయణరెడ్డి, రఘునాథరెడ్డి, భారతి, కవిత, బ్రిక్స్ సాయి, సుబ్రమణ్యం, అదినారాయణ, నాగభూషణ రాజు, వెంకటేష్, సందీప్, రమేష్ పాల్గొన్నారు.

ఓడీ చెరువు: మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం అమలుపై తిప్పేపల్లి, మామిళ్లకుంట్లపల్లి, డబురువారిపల్లి, చింతమానుపల్లి, కొండకమర్ల గ్రామాల్లో మంగళవారం గృహ సారథులకు మంగళవారం అవగాహన కల్పించారు. జెడ్పీటీసీ కుర్లి దామోదర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజునాయుడు మాట్లాడుతూ గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకొని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ ఆనందరెడ్డి, అగ్రి అడ్వైజరీబోర్డు మండల చైర్మెన్ లక్ష్మిరెడ్డి, సహకార సంఘ అధ్యక్షుడు ఎద్దుల రామసుబ్బారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు నిషార్ అహమ్మద్, సర్పంచులు రామంద్రారెడ్డి, తొట్లిరంగారెడ్డి, జగన్‌మోహన్‌చౌదరి,నాయకులు రమణ,వీరభద్ర,కేశప్ప, ఎద్దుల అశోక్‌రెడ్డి,శివారెడ్డి పాల్గొన్నారు.


పుట్టపర్తిలో కిట్లు అందజేస్తున్న దృశ్యం

6న వైఎస్సార్ ఆసరా సంబరాలు

ఓడీ చెరువు: మండలంలోని జీవన్ జ్యోతి ఆశ్రమ పాఠశాలలో ఈనెల 6న మధ్యాహ్నం 3 గంటలకు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన ఓడీ చెరువు, నల్లమాడ, అమడగూరు మండలాల మహిళా సంఘం సభ్యులకు వైఎస్సార్ ఆసరా చెక్‌లు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ పోలప్ప, ఏసీ రామ్మోహన్ మంగళవారం తెలిపారు.

శ్రీనాథ్ కుటుంబానికి అండగా ఉంటాం


శ్రీనాథ్ కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం గూనిపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కృష్ణాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత శ్రీనాథ్ యాదవ్ కుటుంబాన్ని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. శ్రీనాథ్ మృతి పార్టీకి తీరని లోటన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడని ఎమ్మెల్యే అన్నారు. శ్రీనాథ్ భార్య, సోదరులను ఎమ్మెల్యే ఓదార్చి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రయోజనాలను త్వరగా అందేవిధంగా చర్యలు తీసుకుంటానన్నారు. అదేవిధంగా అనారోగ్యానికి గురైన గూనిపల్లి సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డిని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పరామర్శించారు.

వేకువజామునే పింఛన్ అందజేత


దంపెట్లలో తెల్లవారుజామునే వృద్ధురాలికి పింఛన్ నగదు అందజేస్తున్న వలంటీర్

బత్తలపల్లి: సామాజిక పింఛన్ల పంపిణీలో సరికొత్త ఒరవడితో లబ్ధిదారులు ఆశ్చర్యపోతున్నారు. ఏప్రిల్ నెలకు సంబంధించి మంగళవారం నుంచి పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మంగళవారం ఉదయం సర్వర్లు బిజీగా ఉంటాయన్న ఉద్దేశంతో కొందరు వలంటీర్లు తెల్లవారుజాము 4 గంటల నుంచే పింఛన్లు పంపిణీని ప్రారంభించారు. మండలంలో వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ తదితర సామాజిక పింఛన్లు మొత్తం 6,233 ఉన్నాయి. మంగళవారం సాయంత్రం 4 గంటలకు 4,438 మందికి పంపిణీ చేసి 70 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి కాగా పనులకు వెళ్లి వచ్చిన వారికి పంపిణీ చేయగా రాత్రికి 90 శాతంపైగా లబ్ధిదారులకు సాయం అందించడం గమనార్హం.

ముగిసిన యోగి వేమన ఉత్సవాలు


ఉట్టిని అందుకునేందుకు పోటీ పడుతున్న యువకులు

గాండ్లపెంట: మండల పరిధిలోని కటారుపల్లిలో ఈనెల 2నుంచి అధికారంగా జరుగుతున్న యోగి వేమన ఉత్సవాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఉట్టి తిరునాలను నిర్వహించారు. ఆలయం ముందు ఇనుప స్తంభం ఏర్పాటు చేసి దానికి నూనెలు రాశారు. దానిపైఉన్న ఉట్టిని అందుకునేందుకు యువత ఉత్సాహం చూపించారు. మద్దివారిగొందికి చెందిన యువకుల బృందం ఉట్టిని అందుకుంది.

వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి

ఎన్పీకుంట: వేసవిలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని, దీనిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ ఆనంద్‌వర్ధన్ సూచించారు. 65 సంవత్సరాలు పైబడిన వారు, గర్భిణులు, బాలింతలు, పసిపిల్లలు, అధికరక్తపోటు కలిగిన వారు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామీణులకు వివరించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. పీహెచ్ఎన్ పాల్గొన్నారు.

'మా నమ్మకం నీవే జగనన్న'పై నేడు సమావేశం

గాండ్లపెంట: 'మా నమ్మకం నీవే జగనన్న' కార్యక్రమంపై 4 గ్రామ సచివాలయాల పరిధిలో బుధవారం సమావేశాలు నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోరెడ్డిచంద్రశేఖరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గజ్జలరవీంద్రారెడ్డి మంగళవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు కురుమామిడి సచివాలయం, 12గంటలకు వేపరాల, 2 గంటలకు సోమయాజులపల్లి, 3.30కి మలమీదపల్లి గ్రామ సచివాలయాల పరిధిలో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

రోడ్డు విస్తరణకు మార్కింగ్

తాడిమర్రి: తాడిమర్రిలోని ప్రధాన రహదారిలో పోలీసుస్టేషన్ నుంచి తూర్పు చెరువుకట్ట వరకు రోడ్డు విస్తరణ కోసం అధికారులు మంగళవారం ప్రభుత్వ స్థలం హద్దులను గుర్తించారు. ధర్మవరం డివిజన్ ఆర్ అండ్ బీ ఏఈఈ హారిక మాట్లాడుతూ 130 అడుగుల రోడ్డు విస్తరణలో భాగంగా మొదటి రోజున రోడ్డుకు ఓ వైపు ఉన్న ప్రభుత్వ స్థలం గుర్తించి మార్కింగ్ వేసినట్లు ఆమె తెలిపారు. రెండు, మూడు రోజుల్లోగా హద్దులు గుర్తించడం పూర్తి చేస్తామని ఆమె వివరించారు.

నిత్యావసరాల అందజేత

ఓడీ చెరువు: మండలంలోని కొండకరమర్ల గ్రామానికి చెందిన అభాగ్యురాలు శాంతమ్మ అనే వృద్ధురాలికి అదే గ్రామానికి చెందిన అబూబకర్ సిద్దిక్ మంగళవారం 50 కిలోల బియ్యం, చక్కెర, ఆయిల్, రవ్వ, కందిపప్పు తదితర సరుకులు వితరణ చేశారు.

సంక్షేమ పథకాలను వివరించండి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి


నల్లమాడ: మాట్లాడుతున్న సచివాలయాల మండల కన్వీనర్ గంగిరెడ్డి

కదిరి టౌన్: ఈ నెల7 నుంచి నిర్వహించనున్న జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పిలుపునిచ్చారు. కదిరి మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్, కదిరి రూరల్ మండలాల ప్రజాప్రతి నిధులు, సచివాలయ కన్వీనర్లతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. గృహ సారథులు, కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి పథకాల అమలుపై ఆరా తీయాలని, ఏవైనా లోటుపాట్లు ఉంటే గుర్తించాలన్నారు. సమస్యలపై ఆరా తీయాలన్నారు. మీ పరిధిలో పరిష్కరించలేని సమస్యలను తన దృష్టికి తీసుకురావాలన్నారు.

నల్లమాడ: 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని మండలంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు. సచివాలయాల మండల కన్వీనర్ ఏ.గంగిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్, నల్లమాడ పట్టణ కన్వీనర్ వేణుగోపాల్ గౌడ్ మంగళవారం ఎంపీడీఓ సమావేశ భవనంలో గ్రామ వలంటీర్లు, గృహ సారథులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా వలంటీర్లు, గృహ సారథులు తమ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఆ కుటుంబానికి చేకూరిన లబ్ధిని తెలియపర్చాలన్నారు. ఏవైనా సమస్యలుంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పెమనకుంటపల్లి తండా పంచాయితీ సర్పంచ్ ఆనంద్‌నాయక్, నాయకులు శంకర్‌నాయక్, షంషీర్, రఫీ, చిన్నాదేవి, రమణమ్మపాల్గొన్నారు.

అమడగూరు: మా భవిష్యత్తు నువ్వే జగనన్న కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా చినగానిపల్లి, చీకిరేవులపల్లి, అమడగూరు గ్రామ సచివాలయాల్లో గ్రామ వలంటీర్లకు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు మంగళవారం ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. కార్యక్రమ విధివిధానాలను తెలియజేశారు. ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయప్ప, శివశంకర్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పుట్టపర్తి: జగనన్నే మా భవిషత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బుక్కపట్నం ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సిద్దరాంపురంలో మంగళవారం ఆయన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్తకార్యదర్శి సిద్దరాంపురం కేశప్ప, జిల్లా యూత్ నాయకుడు గోవర్దనరెడ్డి, సర్పంచ్ రమణయ్య, మండల అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ వెంకటచౌదరి, సొసైటీ మాజీ అధ్యక్షుడు మాధవరెడ్డి పాల్గొన్నారు.

చంద్రప్రభ వాహనంపై ఊరేగిన లక్ష్మీచెన్నకేశవస్వామి

తాడిమర్రి: స్థానిక శ్రీలక్ష్మీ తారమ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి వారిని చంద్రప్రభ వాహనంపై ఊరేగించారు. అర్చకులు సంతోష్‌శర్మ ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొబ్బరి ఆకులు, మామిడి తోరణాలు, పూలమాలతో అలంకరించిన ఉత్సవ పల్లకిలో స్వామిని ఉంచి పురవీధుల్లో ఊరేగించారు. మహిళలు స్వామికి కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.


లక్ష్మీ చెన్నకేశవస్వామిని ఊరేగిస్తున్న దృశ్యం

చౌడేశ్వరీ అమ్మవారి ఊరేగింపు

అమడగూరు: మండలంలోని చీకిరేవులపల్లిలో మంగళవారం చౌడేశ్వరీ అమ్మవారి విగ్రహ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అమ్మవారిని ప్రతి ఇంటి ముంగిటకూ తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వడివేలును సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

ముగిసిన చేనేత నాయకుల దీక్షలు

ధర్మవరం: చేనేత సమస్యల పరిష్కారానికి చేనేత సంఘం నాయకులు తహసీల్దార్ కార్యాలయం బయట చేపట్టిన 36 గంటల చేనేత దీక్షలు మంగళవారం ముగిశాయి ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జింకా చలపతి మాట్లాడుతూ చేనేత రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని, ప్రతి చేనేత కుటుంబానికి 150 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు.

6న మండల సమావేశం

ఓడీ చెరువు: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఫర్వీన్‌బాను అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ పోలప్ప మంగళవారం తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పకుండా హాజరుకావాలని ఎంపీడీఓ సూచించారు.

ఉత్సాహంగా పోతలయ్యస్వామి పార్వేట

కనగానపల్లి: మండలంలోని వేపకుంటలో మంగళవారం పోతలయ్యస్వామి పార్వేట ఉత్సవాన్ని గ్రామస్తులు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోతలయ్యస్వామి మూలవిరాట్‌కు విశేష పూజలు నిర్వహించారు. వివిధ పుష్పాలతో అలంకరించారు. సాయంత్రం పోతలయ్య స్వామి ఉత్సవ విగ్రహాన్ని మంగళవాయిద్యాల మధ్య గ్రామ పొలిమేరల్లోకి ఊరేగింపుగా తీసుకు వెళ్లారు. అక్కడ స్వామివారికి పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని యువకులు వేటకు వెళ్లి తెచ్చిన కుందేళ్లను ఊరి బయట జనం మధ్యలో వదిలారు. ఆ తర్వాత పార్వేట నిర్వహించారు.


వేపకుంటలో పోతలయ్యస్వామి ఊరేగింపులో పాల్గొన్న ఎస్ఐ హనుమంతరెడ్డి